


శుక్రవారం 4 జూలై 2025 పేజీలు : 10

# అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి




నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలి

మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ హైమావతి సమీక్ష

# నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు , అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు ప్రజల రక్షించడానికి ప్రజారోగ్యం ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.



# శిథిలావస్థలో పశువుల ఆస్పత్రి..



50 సంవత్సరాల పశువుల ఆసుపత్రి,,,,,,

పశువుల ఆరోగ్యం కాదు ఆస్పత్రికి వస్తే అనారోగ్యమే,,,,,

నూతనమండల కార్యాలయాలను పట్టించుకున్న నాయకులు.

కనీసం దయ చూపలేదు,,,,

చికిత్స కేంద్రంపై కూలిన వృక్షం తప్పిన ప్రాణాపాయం..

అధికారులు స్పందించాలని కోరుతున్న రైతులు..

## ఈ నెల 9 తలపెట్టిన అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలి

**హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వ రైతు , కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న తలపెట్టిన అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో... మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో వచ్చిన మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చాక కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి , అధికారంలోకి వచ్చాక విస్మరించారని అన్నారు. నూతనంగా తీసుకొచ్చిన వ్యవసాయ పాలసీ లో కనీస మద్దతు ధర ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. అభివృద్ధి పేరిట వ్యవసాయ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రధానమంత్రి ఫజల్ భీమా యోజన పథకం రైతుల కంటే , కంపెనీలకే లబ్ది జరుగుతుందని ఆరోపించారు. అమెరికా దేశంతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం వల్ల... రైతులకు విఘాతం కలిగిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా విధానాలను ప్రతి ఒక్కరు ఖండించాలని... అఖిల భారత సమ్మెలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## తగ్గేదే లేదు.. మీనాక్షి నటరాజన్‌కు తేల్చి చెప్పిన కొండా దంపతులు

**వరంగల్ :** వరంగల్ కాంగ్రెస్ పార్టీలో ఏర్పడిన అంతర్గత సంక్షోభంలో కొండా దంపతులు ఏ మాత్రం తగ్గాలని అనుకోవడం లేదు. కొండా దంపతులు కావాలా.. తాము కావాలో తేల్చుకోవాలని ఇతర నేతలు అల్టిమేటం జారీ చేయడంతో చివరికి మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు వారిద్దరిని పిలిచి మాట్లాడారు వివరణ తీసుకున్నారు. కొండా దంపతులు కూడా పదహారు పేజీల్లో వరంగల్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నేతలపై, వారు చేస్తున్న వ్యవహారాలపై నివేదిక ఇచ్చారు. తర్వాత మీడియాతో మాట్లాడి తాము తగ్గేది లేదన్న సంకేతాలు ఇచ్చారు. తాను బలహీనవర్గాల ప్రతినిధినని ఎవరికీ భయపడబోనని కొండా మురళి స్పష్టం చేశారు. ఒకరిపై ఎప్పుడూ కామెంట్లు చేయమన్నారు. రేవంత్ రెడ్డి మరో పదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నానని.. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యమని కొండా మురళి విధేయత చూపారు. మంత్రికి సంబంధం లేకుండా అలయ కమిటీలు వేస్తున్నారు. మంత్రికి తెలియకుండా పోస్టింగ్ లు ఇస్తున్నారు. కడియం శ్రీహరి అక్రమ మైనింగ్ చేస్తున్నారని ఆరోపించారు. పని చేసే వాళ్లపై రాళ్లు వేస్తారు. మేం ప్రజలకోసం పని చేస్తున్నామన్నారు. తన కుమార్తె రాజకీయాన్ని కొండా సురేఖ సమర్థించారు. ఎవరి రాజకీయాలు వాళ్లవని తన కుమార్తె పరకాల నుంచి రాజకీయాలు చేయాలనుకుంటున్నారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ను బతికించడమే కొండా మురళి ఉద్దేశం. రాహుల్ ను ప్రధాని చేయడం, రేవంత్ అన్నను పదేళ్లు సీఎంగా ఉండటం నా ఉద్దేశం. లోకల్ బాడీ ఎన్నికల్లో వరంగల్ జిల్లాలో అన్ని కాంగ్రెస్ గెలిచేలా పని చేస్తామన్నారు. కొండా మురళికి ఎమ్మెల్సీ కి అవకాశం ఇచ్చినా ఇవ్వకపోయినా ఎంపీటీసీలు, జెడ్పీటీసీలను గెలిపించే బాధ్యత తీసుకుంటామన్నారు. మీనాక్షి నటరాజన్ దగ్గర కూడా వారు ఏ మాత్రం తగ్గలేదు. ఇతర నేతలపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. దీంతో ఇతర నేతలు, కాంగ్రెస్ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

## తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం: కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

**సి.బెళగల్ :** తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం సి.బెళగల్ గ్రామపంచాయతీ నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కి తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను, సంక్షేమాలను వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే వృద్ధాప్య పింఛన్లను వెయ్యి రూపాయలు పెంచి ప్రస్తుతం 4000 రూపాయలను అందిస్తుందని, వికలాంగుల పెన్షన్లను మూడువేల రూపాయలు పెంచి ప్రస్తుతం 6,000 రూపాయలను అందిస్తుందని తెలిపారు. అలాగే కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. అలాగే దీపం పథకం కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తుందని, అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించ్చారని, నిరుద్యోగుల కొరకు డీఎస్సీ నియామకాలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో గుంతలు లేని రహదారులు నిర్మాణాలు కొరకు మండల వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కి బెళగల గ్రామస్తులు పోలకల్ నుండి కంపాడు గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అలాగే సి బెళగల్ గ్రామంలో త్రాగునీటి సమస్యలు తీర్చాలని తెలిపారు. అలాగే ఈనెల చివరిలోపు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలుచేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన దార్శనికతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన పీర్ల దేవుళ్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బి.చంద్రశేఖర్, సింగిల్ విండో చైర్మన్ చిన్న తిమ్మప్ప, తెలుగు యువత అధ్యక్షుడు హరికృష్ణ, ఎంపిటిసి ఈరన్న గౌడ్, తెలుగుదేశం సీనియర్ నాయకులు పోలకల్ అమర్నాథ్, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కలిగించాలి

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



**జగిత్యాల/రాయికల్ :** ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించాలని, రాయికల్ ప్రాంతాల్లో ప్రజలకు అందించే వైద్య సేవలు మరింత మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. రాయికల్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. గురువారం రాయికల్ మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపీ సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్ల ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని అధికారులను సూచించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.రోగులకు డైట్ ఫుడ్ అందించాలి పాలు,ఇడ్లీ, బ్రెడ్, ఫ్రూట్స్ పోషక ఆహార పదార్థాలతో కూడిన ఆహారం అందించాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్టి ఉంచుకొని సీజనల్ వ్యాధులు పై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య కేంద్రంలో ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు..అనంతరం మండల బొర్నపల్లి గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపట్టుతున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.నెల రోజుల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.అలాగేఇటిక్యాల గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవఖాన సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి,నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ ,ఎమ్మార్వో నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, ఈపిఆర్ ఓ లక్ష్మణ్ రావు,వైద్య సిబ్బంది,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## రెడ్ హ్యాండ్ గా పట్టుకొని దేహశుద్ధి చేసిన కార్యదర్శి భార్య




**చేర్యాల, జులై 3 (ప్రజాజ్యోతి):** భార్య ఉండగా వేరొక మహిళతో సహజీవనం కొనసాగిస్తున్న పంచాయతీ కార్యదర్శిని అతని భార్య రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని దేహశుద్ధి చేసిన సంఘటన చేర్యాల పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. కార్యదర్శి ఏటి బాబు భార్య జ్యోతి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రానికి చెందిన ఏటి బాబు సిద్దిపేట రూరల్ మండలం రాంపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు.ఆయనకు భార్య, కూతురు, కొడుకు ఉండగా భార్య అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తోంది. భార్యా భర్తల మధ్య గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. కొంత కాలంగా ఆంధ్రాకు చెందిన ఒక మహిళతో సహజీవనం కొనసాగిస్తూ చేర్యాల మండల కేంద్రంలో నివాసం ఉంటున్నాడు. భర్త పై అనుమానం వచ్చిన భార్య తన బంధువులతో కలిసి గురువారం బాబు నివాసం ఉంటున్న ఇంటి వద్దకు వెళ్లి ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని దేహశుద్ధి చేసింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి ఇరువురిని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి

**– సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో.**



**చేర్యాల జులై 3 (ప్రజాజ్యోతి):** చేర్యాల మండలకేంద్రంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వస్తున్న సందర్భంగా పోలీసులు ముందస్తుగా సిపిఎం నాయకులను అరెస్ట్ చేశారు. పార్లమెంటు ఎన్నికలలో చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తానని వాగ్దానం చేసి చేర్యాల ప్రాంత చేర్యాల,మద్దూరు, కొమురవెల్లి, దుల్మిట మండలాల ఓట్లతో గెలిచి 15 నెలలు గడుస్తున్న ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష ఐన రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరిచిపోయాడని గుర్తుచేసినందుకు సిపిఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో తెలిపారు.అరెస్టులు చేసినంత మాత్రాన రెవెన్యూ డివిజన్ సాధనను ఆపలేరని ఇప్పటికైనా రెవెన్యూ డివిజన్లను ప్రకటించే అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఈ ప్రాంత ప్రజల మనోభావాలను చర్చించి ఈ ప్రాంత ప్రజలకు ఎంపీ ఇచ్చిన మాట నిలుపుకోవాలని, లేనిపక్షంలో ఈ ప్రాంత ప్రజలను మేధావులను, ప్రగతిశీల వాదులను, రెవెన్యూ డివిజన్ కోరుకునే ఇతర రాజకీయ పార్టీలన్నీ కలుపుకొని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్, సిపిఎం చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, సిపిఎం నాయకులు బోయిని మల్లేశం ,ముస్త్యాల ప్రభాకర్, గొరె శ్రీనివాస్, మంచాల నారాయణ, తుప్పతిరాజు, పాక శ్రీనివాస్, గుండ్ల రవీందర్, పండుగ యాదగిరి ఉన్నారు

# ఈనెల 15న తూర్పుగౌని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు

**-బోనాల ఉత్సవాలకు మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు రూ.లక్ష విరాళం**

**అందోలు, జూలై 03, (ప్రజాజ్యోతి):** జోగిపేట తూర్పు గౌని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదిన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్ణయించారు. గురువారం సంఘ భవనంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మాణించారు. ఈ ఉత్సవాల నిర్వాహణకు పట్టణ 17వ వార్డు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. నిర్వాహణ బాద్యతలను రిటైర్డ్ ఉద్యోగి సంఘ నాయకులు తిమ్మిగారి పాండుకు అప్పగించారు. లక్ష రూపాయల విరాళాన్ని అందజేసిన చిట్టిబాబుకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ కుల బంధువులు ఇంటికి ఒక బోనం తీయాలని నిర్ణయించారు. మహంకాళి అమ్మవారి ఊరేగింపు తూర్పు గౌనీ ముదిరాజ్ సంఘం నుండి పోచమ్మ గుడి వరకు జరుపబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు జుట్టు విఠల్, ముదిరాజ్ సంఘ నాయకులు కొత్త శ్రీను, కాళయ్య, నర్సింగ్ సాయిబాబా, జంగిలి వెంకటేశం, అంతం దానయ్య, అంతం శ్రీను, అరిగే వెంకటేశం, అరిగే శ్రీరాములు, దర్మేందర్, అయ్యప్ప సునీల్, గట్టుకింది ఆంజనేయులు పాల్గొన్నారు.



# శిథిలావస్థలో పశువుల ఆస్పత్రి.. కూలుతున్న చెట్లు పగులుతున్న గోడలు..





**50 సంవత్సరాల పశువుల ఆసుపత్రి,,,,,,**

**పశువుల ఆరోగ్యం కాదు ఆస్పత్రికి వస్తే అనారోగ్యమే,,,,,**

**నూతనమండల కార్యాలయాలను పట్టించుకున్న నాయకులు.**

**కనీసం దయ చూపలేదు,,,,**

**చికిత్స కేంద్రంపై కూలిన వృక్షం తప్పిన ప్రాణాపాయం,,,,**

**అధికారులు స్పందించాలని కోరుతున్న రైతులు,,,,**

**రామయంపేట్ జూలై 3 నేటి ధాత్రి (మెదక్)** రామాయంపేట రాజకీయ పట్టణమే కానీ అభివృద్ధికి ఆమడ దూరంలో కొనసాగుతున్నది 50 సంవత్సరాలు గా నిర్మించిన మండల ప్రజా పరిషత్ పురాతన బ్లాక్ ఆఫీస్ భవనాలను తొలగించి నూతనంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయం నిర్మించిన నాయకులు పై అధికారులు శిథిలవస్తులో ఉన్న మూగజీవాల చికిత్స కేంద్రాన్ని ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమని ప్రజలు అంటున్నారు వుల ఆసుపత్రి ఇప్పటివరకు కూడా ఎటువంటి మరమ్మత్తులకు కనీస అవసరాలకు నోచుకోకపోవడం విచారకరం ముందు భాగంలో శిథిలమైపోతున్న రెండు గదులు దానికి ఉన్న మెయిన్ గేటు అలాగే వదిలేసి వెనుక వైపు నుంచి చికిత్స కార్యక్రమాలు చేపడుతుండడంతో ఈ రెండు గదుల్లో అసాంఘిక కార్యకలాపాలు తాగుబోతులకు ఆలవాలంగా మారిందని స్థానికులు అంటున్నారు పశువులు మధ్యలో తగ్గిపోయిన చాలామంది రైతులు పాడి రైతులు గేదెలను ఆవులను పెంచుకుంటున్నారు అలాగే ఇంటిలో పెంచుకునే కుక్కలు చికిత్స కొరకు పశ్వాసుపత్రి ఎంతైనా అవసరం ఉంది విలువైన మందులు ఇంజక్షన్లు నిల్వ చేసుకోవడానికి ఉన్న ప్రధాన గది నాచు గోడల పగుళ్లు వర్షం పడితే రక్షణ లేదని వైద్యాధి కారులు వాపోతున్నారు ఉరిమి ఉరిమి మంగళం మీద పడ్డట్టు మంగళవారం రోజు రాత్రి ఆసుపత్రి ఆవరణలో ఉన్న పెద్ద చెట్టు వానకు విరుచుకు పడడంతో పశువులకు చికిత్స చేసే షెడ్డు పూర్తిగా కూలిపోవడం జరిగింది ఒకవేళ అది చికిత్స సమయంలో పడి ఉంటే డాక్టర్ తో పాటు రైతులు గేదలు కూడా మరణించేవని ప్రజలు అంటున్నారు ఇప్పటికైనా అధికారులు ఆరోగ్యకరమైన ఆసుపత్రిని అనారోగ్యకరంగా మార్ ఉన్న పరిస్థితులను గుర్తించి దానికి మరమ్మత్తులు కొత్త చెట్టు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు

# నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలి

**సెలవు రోజుల్లో కూడా ప్రజారోగ్యంపై ఆసుపత్రిలో డాక్టర్లు , సిబ్బంది అందుబాటులో ఉండాలి..**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....**

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:** పెద్ద శంకరంపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు , అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు ప్రజల రక్షించడానికి ప్రజారోగ్యం ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు....



# విద్యార్థుల నమోదు శాతం పెరగాలి...

**గణిత టీచర్ గా మారిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

**నాణ్యమైన భోజనం తో పాటు నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యం....**

**తరగతి గదిలలో విద్యార్థులకు పాఠాలు బోధించి సామర్థ్యాల పరిశీలన.....**

**విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్.**

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** పెద్ద శంకరం పేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులను నమోదు శాతం పెంచాలని విద్యార్థుల భవిష్యత్ ప్రగతికి మార్గదర్శనం చేయడం వంటి పనులు ఉపాధ్యాయులు చేయవలసిన ముఖ్యమైన బాధ్యతలలో భాగమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి వసతులు విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మెనూ ప్రకారం నాణ్యత, ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. 9వ తరగతి విద్యార్థులతో గణిత టీచర్ గా మారి గణిత పాఠాలు బోధించారు. దాదాపు 30 నిమిషాల పాటు గణితం ను ఎలా నేర్చుకోవాలి ఎలా ఒడిసి పట్టాలి అని మెలకువలు నేర్పిస్తూ గణితం లో ఉన్న సిద్ధాంతాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు సంధిస్తూనే సమాధానాలు రాబట్టారు. విద్యార్థులను చెప్పలేని సమాధానాలను స్వయంగా విద్యార్థులకు బోధించారు.విద్యార్థులలో మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రేరణను కలిగించారు. విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని, వారు కృషి చేయడానికి, ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు.

# పండరీపూర్ యాత్ర భక్తుల కొరకు ప్రత్యేక బస్సు సౌకర్యం నారాయణఖేడ్ డిపో నుండి. డిపో మేనేజర్ మల్లేశం



**... కల్హే ర్. 3.జులై. ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ డిపో నుండి పండరీపూర్ భక్తుల యాత్ర కొరకు ప్రత్యేక బస్సు సౌకర్యం సాయంత్రం 5వ తారీఖు శనివారం రోజు సాయంత్రం 6 గంటలకు నారాయణఖేడ్ నుండి బస్సు బయలుదేరుతుంది. పండరీపూర్ నుంచి తిరుగు ప్రయాణం లో వయా తుల్జాపూర్ మీదుగా సాయంత్రం సోమవారం. ఏడు గంటలకు నారాయణఖేడ్ చేరుకుంటుందని డిపో మేనేజర్ మల్లేశం తెలిపారు పండరీపూర్ లో..ఉన్న వారి..కొరకు. సూపర్ ఎక్స్ప్రెస్ బస్సు. తిప్పుచున్నమని డిఎం తెలిపారు.. అలాగే టోల్గేట్ టు బార్డర్ టాక్స్ లు పరిమిట్లు పార్కింగ్ ఛార్జ్. అన్ని కూడా ఆర్టీసీ మేనేజ్మెంట్ భరిస్తుందని డిపో మేనేజర్ మల్లేశం తెలిపారు. త్వరగా టికెట్ బుక్ చేసుకోవాలి అని. అలాగే ఒక మనిషికి టికెట్ రానుపోను 2200 మాత్రమే. ఏదైనా వివరములకు సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్. 9959223170. 9441071134. సంప్రదించగలరు.

# పదోన్నతి పై వెళ్తున్న డిప్యూటీ ఎస్.ఈ. (డిప్యూటీ సూపర్డెంట్ ఇంజనీర్) రాజేంద్ర ప్రసాద్ ని ఘనంగా సన్మానించిన సంగారెడ్డి జిల్లా నీటిపారుదల శాఖ ఉద్యోగులు

**సంగారెడ్డి , జూలై 3, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి –**సంగారెడ్డి జిల్లా నీటిపారుదల శాఖ కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో, పదోన్నతి పొందిన డిప్యూటీ ఎస్.ఈ. రాజేంద్ర ప్రసాద్ ని ఘనంగా సన్మానించారు. శ్రీ రాజేంద్ర ప్రసాద్ తన ఉద్యోగ జీవితంలో నిరంతర కృషితో, నిబద్ధతతో, సేవాభావంతో ఎంతో కీర్తిని అందుకున్నారు. ఆయన సమర్థవంతమైన నాయకత్వం, సమస్యల పరిష్కార శైలి, సహోద్యోగులతో సమన్వయంతో కూడిన వ్యవహారశైలి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచాయి.ఈ సందర్భంగా జిల్లా ఉద్యోగులంతా ప్రసాద్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్.ఈ. స్థాయికి పదోన్నతి పొందిన ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సత్కరించి, స్మృతిచిహ్నాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఉద్యోగ సంఘం నాయకులు, సహోద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు ప్రసంగాల్లో రాజేంద్ర ప్రసాద్ సేవలను కొనియాడారు. సంఘ నాయకులు మాట్లాడుతూ, ప్రసాద్ పదోన్నతి తమ శాఖకు గర్వకారణమని, ఇది ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు.



ఆయన చూపిన సమర్థత, ప్రతిభ, దశాబ్దాలుగా చేసిన కృషికి ఇది తగిన గుర్తింపు అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం ముగింపులో రాజేంద్ర ప్రసాద్ కూడా తనను సన్మానించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఉద్యోగులన్నీ సమష్టిగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమం వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగస్తులందరు పాల్గొన్నారు.

# రాష్ట్ర విత్తన క్షేత్రంలో సదాశివపేట లో సహాయ వ్యవసాయ సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ డి.వైద్యనాథ్

**సంగారెడ్డి , జూలై 3 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం లో వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ .డి.వైద్యనాథ్ వ్యవసాయ సంచాలకులు పదోన్నతి పొందారు.ఆయన గురువారం సదాశివపేట పట్టణంలోని రాష్ట్ర విత్తన క్షేత్రం సదాశివపేట లోని కార్యాలయంలో సహాయ వ్యవసాయ సంచాలకులుగా పదవి బాధ్యతలు స్వీకరించారు . ఈ సందర్భంగా పదోన్నతి పై వచ్చిన డాక్టర్. డి .వైద్యనాథ్ కి కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు . అనంతరం డివైద్యనాథ్ కార్యాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట వ్యవసాయ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నిష్పాక్షపాతంగా పోలింగ్ జరిగేలా చూడాలి

బిఎల్ వో లకు శిక్షణలో

మెదక్ ఆర్డీఓ రమాదేవి

**మెదక్ (ప్రజాజ్యోతి) 03 జూలై :** ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించడానికే బి ఎల్ వో లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో రమాదేవి సూచించారు. 3 నుండి 17వరకు నిర్దేశించిన షెడ్యూల్ మేరకు శిక్షణ కార్యక్రమాలు గురువారం మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం, మెదక్ మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 34 మంది బి ఎల్ ఓ లకు బూత్ స్థాయి అధికారులైన పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, వీ.ఆర్.ఎలకు అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ (ఏఎల్ఎంటీ) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మెదక్ ఆర్ డి ఓ రమాదేవి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహిం చాలని, నిష్పాక్షపాతంగా పోలింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలని సూచించారు.డోర్ టు డోర్




వెరిఫికేషన్ ,ఫారం 6 ద్వారా ఓట్ల నమోదు గురించి వివరించారు. ఫారం 6ఏ, ఫారం 7, ఫారం 8., బి ఎల్ ఓ యాప్,ఓటరు హెల్ప్‌లైన్ యాప్ , బి ఎల్ ఓలు సూపర్‌వైజర్లు, మాస్టర్ ట్రైనర్లు, డీటీ, తహశీల్దార్, ఆర్డీఓ, శిక్షణ నిర్వహించామన్నారు.జూలై 3 నుండి 17వరకు నిర్దేశించిన షెడ్యూల్ మేరకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మణ్ బాబు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు



విద్యార్థుల సంక్షేమ కోసం అన్ని రకాల మౌలిక వసతులు సదుపాయాలు కల్పిస్తూ యూనిఫామ్, టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ అందిస్తున్నామన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని విద్యార్థులు సంతృప్తితో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ పాఠశాల సందర్శన సందర్భంగా ప్రధానోపాధ్యాయులను పిలిపించి పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వసతులు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న వనరులు, గత సంవత్సరం తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు... ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో షాకిర్ అలీ వివిధ శాఖల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీలో వంట మనిషి పోస్టుకు ధరఖాస్తు చేసుకోవాలి...



ప్రిన్సిపాల్ **విజయ...** పెద్దశంకరంపేటలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వంట మనిషి పోస్టుకు ధరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపల్ విజయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి, అర్హులైన వారు ఈనెల 8వ తేదిలోపు పేటలోని కేజీబీవీలో ధరఖాస్తు 'చేసుకోవాలన్నారు...

## కమలాపురం గ్రామంలో వ్యక్తి దారుణ హత్య...

పడుకున్న వ్యక్తిని హత్య చేసిన గుర్తు తెలియని వ్యక్తులు....




పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ పెద్ద శంకరంపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన తోట సుధాకర్ (43) గురువారం గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం వృత్తి రీత్యా ఆటో నడిపించుకుంటూ జీవనోపాధి సాగిస్తున్న సుధాకర్ బుధవారం రాత్రి తన ఇంటి వరండాలో పడుకుని ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తలపై బలమైన గాయం చేసి హత్య చేయడం జరిగింది.. మృతుని భార్య రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించగా మృతునికి ఒక కుమారుడు ఒక కూతురు ఉన్నారు.. తల్లి తోట మానెమ్మ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మృతుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు..

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నీ సన్మానించిన పేట మండల బిజెపి నాయకులు

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడు రామచంద్ర రావు ను గురువారం హైదరాబాదులో పెద్ద శంకరంపేట మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విఠల్ . నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి.. పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ లు కలిసి పుష్పగుచ్చం శాలువాలతో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు నారాయణఖేడ్ ప్రాంతంలో భారతీయ జనతా



పార్టీని బూత్ స్థాయిలో సంస్థాగతంగా పార్టీ పరిషత్ కోసం కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని సూచించారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో పీట మండలం బిజెపి నాయకులు బుగుడాల కృష్ణ.. ఎర్ర శ్రీహరి.. భూషణం తదితరులు పాల్గొన్నారు.....

# ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్**

**. కల్హే ర్. 3.జులై ట (ప్రజా జ్యోతి.)** సంగారెడ్డి జిల్లాలోని . నారాయణఖేడ్ పట్టణంల మరియు అన్ని మండల కేంద్రాలలో గ్రామీణ ప్రాంతాలలో వ్యాపార వాణిజ్య దుకాణ సముదాయాల్లో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం. వచ్చి తరాల కొరకు కాలుష్య రహిత సమాజం పర్యావరణ పరిసరాల పరిశుభ్రత ప్రకృతి వైవిధ్యాల వికృతితో చెడుగలిగే విధానాలపై అవగాహన ఈ సందర్భంగా ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా రూపొందించిన కవర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ రాజ్ కుమార్, క్లబ్ సభ్యులు



చంద్రశేఖర్ , రవికుమార్, యూసుఫ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలి**

**మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ హైమావతి సమీక్ష**




**హుస్నాబాద్, జూలై 03 (ప్రజా జ్యోతి):** అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి సంబంధిత అధికారులను ఆదేశించారు. హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో గురువారం హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నుండి కొత్తపల్లి 4 వరసల రహదారి నిర్మాణం పనులు ఆయా శాఖల అధికారులు వేగంగా పర్మిషన్ లు ఇవ్వాలని టెండర్ విధానం పూర్తి చేసి రోడ్లు ఇరువైపుల చెట్లు తొలగించడం ఈనెల చివరకల్ల పూర్తి చేయాలని రోడ్డు పనులు మొదలవ్వాలని ప్రతి పనిని ఒక టైం ఫ్రేమ్ పెట్టుకుని పనిచేయాలని అర్ అండ్ బి అధికారులకు సూచించారు. అంతక్కపేట లో 220కెవి విద్యుత్ జంక్షన్ 10 ఎకరాల స్థలం తహసిల్దార్ దగ్గర రెడీగా ఉందని ట్రాన్స్కో అధికారులు వెంటనే ఆయా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. జిల్లెలగడ్డ వద్ద శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల కు సంబంధించిన స్థల సేకరణ పూర్తీ చేశామని రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని అనుమతులు రాగానే ఇంజనీరింగ్ అధికారులకు అందిస్తామన్నారు. కొత్తచెరువు బండ్ డెవలప్మెంట్ కోసం ఇరిగేషన్ అధికారులు అనుమతులు ఇవ్వాలని తెలిపారు. రంగనాయక సాగర్ నుండి నీటిని అందించడం కోసం బస్వాపూర్, పోరెడ్డి పల్లి లో కాలువల భూ సేకరణ ప్రక్రియ అవార్డ్ స్టేజ్ పూర్తయిందని తెలిపారు. హుస్నాబాద్ నుండి జనగాం వరకు నిర్మించే రోడ్డు నిర్మాణం ప్రపోజల్ స్టేజ్ లో ఉందనీ నాక్ సెంటర్ కోసం స్థల సేకరణ పూర్తయిందని తెలిపారు. హుస్నాబాద్ రింగ్ రోడ్డు ప్లానింగ్ చేసి మూలమలుపులు ఎక్కువగా లేకుండా వాహనదారులు సులభంగా వెళ్లేందుకు మ్యాపింగ్ చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. హుస్నాబాద్ లో అర్టిఎ యూనిట్ ఆఫీస్ కోసం ల్యాండ్ అందించామని ప్రపోజల్ స్టేజ్ ఉందని తెలిపారు. డిగ్రీ కళాశాలలో పిజి ఏంకామ్ కోర్సు కు 60 సీట్లు మజూరైయ్యాయని, ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ అయిన ఇల్లు గ్రౌండింగ్ కలవాలని ఏంపిడిఓ, మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. 150 పడకల ఆసుపత్రి, కోహెడ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ క్యాంప్లెక్స్ నిర్మాణం, ఇండస్ట్రియల్ పార్కు, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, సింగరాయకొండ ప్రాజెక్ట్ ద్వారా కొత్త ఆయకట్టుకు నీరు అందించడం కోసం కాలువల భూ సేకరణ పనుల, స్పోర్ట్స్ స్టేడియంలో ఆడిటోరియం, స్విమ్మింగ్ పూల్, జిమ్ ప్రపోజల్ గూర్చి తదితర అభివృద్ధి కార్యక్రమాల గూర్చి అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రామ్మూర్తి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 3** మండల కేంద్రమైన కౌడిపల్లిలో గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ను మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లో రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. మొదటిసారి స్టేషన్ విజిట్ కి వచ్చిన ఎస్పీ శ్రీనివాసరావుకి ఎస్సై రంజిత్ రెడ్డి మొక్కను బహుకరించారు.. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మెదక్ ఎంపీ రఘు నందన్ రావును పరామర్శించిన పేట మండల బిజెపి నాయకులు.. ..



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** ఇటీవలే హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసుకున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావును గురువారం పెద్ద శంకరంపేట మండలం బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విఠల్.. బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ లు పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు బుగుడాల కృష్ణ.. ఎర్ర శ్రీహరి. భూషణం తదితరులు పాల్గొన్నారు..

## అల్లాదుర్గం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**అల్లాదుర్గం జులై 03 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. లైన్స్ క్లబ్ అల్లాదుర్గం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అల్లాదుర్గం లోని కస్తూర్బా గాంధీ విద్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మండల పరిధిలోని చిల్వర్ జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల లో వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు ముందుంటుందని వారు తెలిపారు. ,ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు కొండమల్లప్ప, సెక్రెటరీ కంచరి బ్రహ్మం, కోశాధికారి రఘువీర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పాలకవర్గం వస్తేనే ప్రారంభమా





- గ్రామాల్లో అసంపూర్తిగా అభివృద్ధి భవనాలు
- పంచాయతీ భవనాలు పూర్తి అయిన నోచుకోని వైనం
- నిరుపయోగంగా సమీకృత భవనం

**జగదేవపూర్: జూలై 03(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలంలో వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు పూర్తి అయినప్పటికీ ప్రారంభానికి నోచుకోవడం లేదు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులు నేటికి కొనసాగుతున్నాయి. గ్రామ పంచాయతీ భవనాలు కొన్ని గ్రామాల్లో పూర్తి కాగా మరికొన్ని గ్రామాల్లో నత్తనడకనా సాగుతున్నాయి. అలాగే సమీకృత భవనం పూర్తి కాగా ప్రారంభానికి ఎదురుచూస్తోంది. అలాగే ఫంక్షన్ హాల్ కూడా అసంపూర్తిగా మిగిలిపోయాయి. కొత్త పాలకవర్గం వస్తేన్నే ప్రారంభించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. జగదేవపూర్ మండలంలో 29 గ్రామాల్లో పలు రకాల అభివృద్ధి పనులు అసంపూర్తిగా ఉండిపోయాయి. జగదేవపూర్ లో రూ. పది కోట్ల నిధులతో సమీకృత భవనం నిర్మించారు. పనులు పూర్తి అయి ఏడాది దాటుతున్న ప్రారంభించలేదు. ప్రస్తుతం ఆ భవనం నిరుపయోగంగా మారింది. అలాగే చాలా గ్రామాల్లో ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. పంచాయతీ భవనాలు ఇలా..తిగుల్ నర్సాపూర్, పీర్లపల్లి గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలు పనులు పూర్తి అయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. అలిరాజ్ పేట, తిమ్మాపూర్, మందాపూర్, పలుగుగడ్డ గ్రామాల్లో భవన నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్న పూర్తి చేయడం లేదు. రాయవరం, కొత్తపేట గ్రామాల్లో ఫిల్లర్ల స్థాయిలోనే పనులు నిలిచిపోయాయి. అసంపూర్తిగా ఫంక్షన్ హాల్..మండలంలో చాలా గ్రామాల్లో ఫంక్షన్ హాల్ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. బిజి వెంకటాపూర్, పీర్లపల్లి గ్రామాల్లో ప్రారంభించిన వినియోగంలో లేదు. గొల్లపల్లి గ్రామంలో పూర్తి అయినప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. జగదేవపూర్, తిగుల్ నర్సాపూర్, చాట్లపల్లి, ఇటిక్యాల, వట్టిపల్లి, బస్వాపూర్, తిమ్మాపూర్, చిన్న కిష్టాపూర్, అలిరాజ్ పేట గ్రామాల్లో ఫంక్షన్ హాల్ పనులు నత్తనడకనా సాగుతున్నాయి. సదరు కాంట్రాక్టర్ లు బిల్లులు రావడం లేదని పనులు చేయకుండా నిర్మాణ పనులను నిలిపి వేశారు. తిగుల్, ధర్మారం గ్రామాల్లో భోజనశాల పనులు నేటికి ప్రారంభించలేదు. గ్రామాల్లో ఫంక్షన్ హాల్ పనులు పూర్తి కాకపోవడం వల్ల పేదలు ఇంటి దగ్గరనే పెళ్లిళ్ల చేస్తున్నారు. కొత్త ప్రజాప్రతినిధులు వస్తేనే.. పలు గ్రామాల్లో వివిధ రకాల అభివృద్ధి పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ప్రారంభించడం లేదు. గత ప్రజాప్రతినిధులు మాజీలుగా మారడం, గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. అలాగే ప్రభుత్వం కూడా మారింది. ఒకవేళ ప్రారంభిస్తే ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ప్రారంభించాలి. కానీ ప్రస్తుతం ప్రారంభించడానికి ప్రభుత్వ పార్టీ నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం కొత్త పాలకవర్గం ఏర్పాటు కాగానే ప్రారంభించే అవకాశం ఉంది.

## సోషల్ మీడియాకు డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




ఎస్ ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్

**రాయపోల్, జూలై 03 ప్రజా జ్యోతి :** విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాలు, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత బాగుంటుంది. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతీ ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని.. సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ మహేష్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు కంది పంట విత్తనాల పంపిణీ



**జగదేవపూర్ :జూలై 03(ప్రజాజ్యోతి)** కంది పంట సాగు విస్తీర్ణం పెంపుదల కోసం ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా మిషన్ పప్పు దినుసులు 2025 పథకం లో భాగంగా మండలానికి అదనంగా కేటాయించిన 20 కంది పంట 4 కిలోల సంచులను మండల వ్యవసాయ అధికారి వసంతరావు రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది పంట సాగు విస్తీర్ణం పెంపుదల కొరకు ప్రభుత్వం ఈ పథకం ద్వారా రైతులకు చేయూతగా 105 కందిరకం 100 శాతం రాయితీపై అందించటం జరిగిందని అన్నారు. కంది పంట సాగు విషయంలో మెలకువలను పలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి, జగదేవ్పూర్ బ్యాంక్ మేనేజర్ నాగభూషణం, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఖలీల్, మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అధైర్య పడోద్దు..అండగా ఉంటాం

- డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి



**జగదేవపూర్: జూలై 03(ప్రజాజ్యోతి)** ఆపదలో ఉన్న కార్యకర్తకు అండగా నిలిచిన డిసిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డి. గురువారం జగదేవ్ పూర్ ఎస్సీ సెల్ టౌన్ ఉపాధ్యక్షులు బైండ్ల చిరంజీవి సోదరుడు బైండ్ల సంతోష్ గత వారం రోజుల క్రితం మృతి చెందిన విషయం విదితమే. మండల నాయకులు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కి సమాచారం అందించారు. వారి తో పాటు తెలంగాణ స్టేట్ యూత్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్షరెడ్డి,గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి,జగదేవపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేసిరెడ్డి రవీందర్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్ సముద్రాల హరినాథ్ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్త నరసింహారెడ్డి తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి కొంపల్లి కరుణాకర్ తో కలిసి మండల కేంద్రంలోని మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బైండ్ల చిరంజీవి ని వారి కుటుంబ సభ్యులు తల్లిదండ్రులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి సోదరుడి ఆత్మకు శాంతి కలగాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టకాలంలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. వారి కుటుంబానికి రూ.24 వేలు నగదు అందించారు. వారితో పాటు సీనియర్ నాయకులు గాల్ రెడ్డి దయాకర్ రెడ్డి అమర రాము ఎండి అజీజ్ బింగి నర్సింలు ఎండి పాషా మండల యూత్ అధ్యక్షులు క్రాంతి యూత్ ప్రెసిడెంట్ వెంకటేష్ దశరథ సురేష్ ఆంజనేయులు వెంకటేష్ సత్యం తదితరులు ఉన్నారు.

# బబ్బూరి రాందాస్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంగ్లీష్ పుస్తకాల పంపిణీ

**బబ్బూరి రాందాస్ గౌడ్ సేవలు అభినందనీయం ృ ఎస్ ఐ దామోదర్**

**మర్కూక్ జులై 03(ప్రజాజ్యోతి )సిద్దిపేట జిల్లా** మర్కుక్ మండలం చేబర్తి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బబ్బూరి రాందాస్ గౌడ్ ఇంగ్లీష్ బుక్ మెటీరియల్స్ అందజేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ ఐ దామోదర్ మాట్లాడుతూ బబ్బూరి రాందాస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ బుక్ మెటీరియల్స్ అందజేయడం వారి సేవలు అభినందనీయం అని ప్రభుత్వ పాఠశాలకు దాతలు అండగా ఉండాలని కోరుకుంటూ, చక్కని విద్యను అందిస్తున్న చేబర్తి ప్రాథమిక పాఠశాల అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు అనంతరం బబ్బూరి రాందాస్ గౌడ్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని దాదాపు పది సంవత్సరాలుగా చేబర్తి ప్రాథమిక పాఠశాల లో ఇంగ్లీష్ బుక్ మెటీరియల్స్ అందజేయడం జరుగుతుందని,విద్యార్థిని విద్యార్థులు




చక్కగా విద్యని అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అశోక్, తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి, మాజీ కో ఆప్షన్ సభ్యులు నయీం షరీఫ్,మల్లేశం, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ తదితరులు వున్నారు.ాాాాాాా

# గూడు లేని నిరుపేదలకు స్వంత ఇళ్లతో ఆత్మగౌరవం పెరుగుతుంది

**చేరుకు శ్రీనివాస్ రెడ్డి**

**తొగుట జులై 03 (ప్రజా జ్యోతి):** మండలంలోని వెంట్రావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి తాము మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలకు స్వంత ఇళ్లతో ఆత్మగౌరవం పెరుగుతుంది అని తెలియజేశారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సి హెచ్. శ్రీనివాస్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్,ఆత్మ కమిటీ డైరెక్టర్ బి. ప్రవీణ్, ఏఈ బాసప్ప, పంచాయతీ కార్యదర్శి రవీందర్,సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, గంట రవీందర్, రాములు, పాత్కుల వెంటేశం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంది రాజు, వడ్డే కిష్టయ్య, మహమ్మద్



షఫీ, స్వామి చరణ్, బాలకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు వోలపు నారాయణ, నాయకులు ఆంజనేయులు, సురేష్, రమేష్, భారత్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, సాజిద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9 తలపెట్టిన అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలి

**హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వ రైతు , కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న తలపెట్టిన అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో... మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో వచ్చిన మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చాక కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి , అధికారంలోకి వచ్చాక విస్మరించారని అన్నారు. నూతనంగా తీసుకొచ్చిన వ్యవసాయ పాలసీ లో కనీస మద్దతు ధర ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. అభివృద్ధి పేరిట వ్యవసాయ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రధానమంత్రి ఫజల్ భీమా యోజన పథకం రైతుల కంటే , కంపెనీలకే లబ్ది జరుగుతుందని ఆరోపించారు. అమెరికా దేశంతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం వల్ల... రైతులకు విఘాతం కలిగిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా విధానాలను ప్రతి ఒక్కరు ఖండించాలని... అఖిల భారత సమ్మెలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## తగ్గేదే లేదు.. మీనాక్షి నటరాజన్‌కు తేల్చి చెప్పిన కొండా దంపతులు

**వరంగల్ :** వరంగల్ కాంగ్రెస్ పార్టీలో ఏర్పడిన అంతర్గత సంక్షోభంలో కొండా దంపతులు ఏ మాత్రం తగ్గాలని అనుకోవడం లేదు. కొండా దంపతులు కావాలా.. తాము కావాలో తేల్చుకోవాలని ఇతర నేతలు అల్టిమేటం జారీ చేయడంతో చివరికి మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు వారిద్దరిని పిలిచి మాట్లాడారు వివరణ తీసుకున్నారు. కొండా దంపతులు కూడా పదహారు పేజీల్లో వరంగల్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నేతలపై, వారు చేస్తున్న వ్యవహారాలపై నివేదిక ఇచ్చారు. తర్వాత మీడియాతో మాట్లాడి తాము తగ్గేది లేదన్న సంకేతాలు ఇచ్చారు. తాను బలహీవర్గాల ప్రతినిధినని ఎవరికీ భయపడబోనని కొండా మురళి స్పష్టం చేశారు. ఒకరిపై ఎప్పుడూ కామెంట్లు చేయమన్నారు. రేవంత్ రెడ్డి మరో పదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నానని.. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యమని కొండా మురళి విధేయత చూపారు. మంత్రికి సంబంధం లేకుండా ఆలయ కమిటీలు వేస్తున్నారు. మంత్రికి తెలియకుండా పోస్టింగ్ లు ఇస్తున్నారు. కడియం శ్రీహరి అక్రమ మైనింగ్ చేస్తున్నారని ఆరోపించారు. పని చేసే వాళ్లపై రాళ్లు వేస్తారు. మేం ప్రజలకోసం పని చేస్తున్నామన్నారు. తన కుమార్తె రాజకీయాన్ని కొండా సురేఖ సమర్థించారు. ఎవరి రాజకీయాలు వాళ్లవని తన కుమార్తె పరకాల నుంచి రాజకీయాలు చేయాలనుకుంటున్నారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ను బతికించడమే కొండా మురళి ఉద్దేశం. రాహుల్ ను ప్రధాని చేయడం, రేవంత్ అన్నను పదేళ్లు సీఎంగా ఉండటం నా ఉద్దేశం. లోకల్ బాడీ ఎన్నికల్లో వరంగల్ జిల్లాలో అన్ని కాంగ్రెస్ గెలిచేలా పని చేస్తామన్నారు. కొండా మురళికి ఎమ్మెల్సీ కి అవకాశం ఇచ్చినా ఇవ్వకపోయినా ఎంపీటీసీలు, జెడ్పీటీసీలను గెలిపించే బాధ్యత

## దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలిృ ఎస్ ఐ దామోదర్




**మర్కూక్ జులై 03(ప్రజాజ్యోతి** )దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ దామోదర్ అన్నారు సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో గురువారం ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసిన మర్కుక్ ఎస్ ఐ దామోదర్ మాట్లాడుతూ ప్రజలు దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని, ఇటీవల పశువుల దొంగతనాలు ఎక్కువయ్యాయని రైతులు జాగ్రత్తగా ఉండాలని, గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు, అలాగే తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి సారించాలని చెడు వ్యసనాల బారిన పడకుండా చూసుకోవాలని, సూచించారు,యువత గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పంపిణీ కార్యక్రమం



**చేర్యాల,జులై 3 ( ప్రజాజ్యోతి)** :చేర్యాల మండల కేంద్రంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కే.హైమవతి చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలాల లబ్ధిదారులకు 636 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. రేపటి నుండే ఇండ్ల నిర్మాణం చేపట్టి మూడు నెలల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి అని సూచించారు.ఇంటి నిర్మాణ ప్రగతిని బట్టి వారం పది రోజులకు ఒకసారి బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు.ఇల్లు కట్టుకున్న ప్రతి ఒక్కరికి విధిగా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుంది అని మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గానికి 3000 ఇండ్లు మంజూరు చేశారాని తెలిపారు. జులై 14న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తారని తెలిపారు.రైతుల భూ సమస్యలను భూభారతి ద్వార శాశ్వత పరిష్కారం చేయడానికి రెవెన్యూ అధికారులను సంప్రదించాలని మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు.చేర్యాల పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ అయ్యేలా ముఖ్యమంత్రి దృష్టికి మరియు రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లి మొదట పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఇంటికి వచ్చి స్వంత ఖర్చులతో గృహ ప్రవేశం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, సిద్దిపేట ఆర్డీవో సదానందం, జెడ్పిసిఓ రమేష్, మండల స్పెషల్ ఆఫీసర్ ఏడి గ్రౌండ్ వాటర్ నాగరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.